రుణమాఫీ రైతు భరోసా పై ప్రభుత్వానికి స్పష్టత కరువు

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెదవాడ రవిబాబు
- రైతు సంఘం ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

మధిర, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు– సభ్యురాలు బెజవాడ రవిబాబు –మందడపు రాణి అన్నారు.రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ అనుబంధ తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్)ఆధ్వర్యంలో మంగళవారం మధిర తహశిల్దార్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబందించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు. తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు.ధరణి పోర్టల పై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రహీం,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం, శిలువేరు శ్రీనివాసరావు, మచ్చ వెంకటేశ్వరరావు, రంగు నాగ కృష్ణ, పొన్నవెల్లి అప్పారావు, ఎస్ కే కొండ,సుజాత,పరుచూరి రామారావు, నాగలక్ష్మి, కిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం

హాజరైన కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



తూప్రాన్, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు హాజరైనారు. ఇందులో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి వారు ప్రత్యేక పూజలను వేద బ్రాహ్మణులచే నిర్వహించి అమ్మవారి దీవెనలను, అనుగ్రహాన్ని పొందుకున్నారు, అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన తీర్థ ప్రసాదంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లగచర్ల రైతులకు అండగా ఉంటాం

బైంసాలో బి ఆర్ ఎస్ నాయకుల నిరసన

బైంసా, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): తమ భూముల విషయంలో ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపట్టిన లగచర్ల రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు డా.కిరణ్ కొమ్రేవార్ పేర్కొన్నారు. వారిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బైంసాలో నిరసన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతులపై అక్రమంగా కేసులు నమోదు చేయించిందన్నారు. అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నించే వారి గొంతు నొక్కే రీతిలో నిర్బంధకాండా కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. లగచర్ల రైతులు అకారణంగా నెల రోజులుగా జైలు జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జైలులో అనారోగ్యంతో అస్వస్థతకు గురైన ఓ గిరిజన రైతును చికిత్సల కోసం బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం ప్రభుత్వ దురాహంకార దమనకాండా విమర్శించారు. వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకుంటే, ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

బిఆర్ఎస్ నేతలను రక్షించుకుంటాం

అక్రమ కేసులను సమిష్టిగా ఎదుర్కొందాం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను ఎప్పటికప్పుడు ఎండగ డుతున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి మీద అక్రమ కేసులు పెట్టిన విషయం విదితమే ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి అక్రమ కేసుల గురించి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,లేతాకుల రఘుపతి రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లడుతూ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుదామన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ని కలిసిన కార్పొరేటర్లు నాయకులు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, జావేద్ ఖాన్, అమృత గౌడ్ కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి నాగరాజు, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కారణంగా.. మామిడిలో పూత ఆలస్యంగా వచ్చే అవకాశం

ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ

చంద్రగిరి, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో చంద్రగిరి మండలం ఐతేపల్లి పంచాయతీ అనంతగుర్రప్పగారి పల్లిలో మామిడి తోటలను ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ మాట్లాడుతూ వర్షాల కారణంగా మామిడిలో పూత ఆలస్యంగా వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రైతులు పూత సరైన సమయానికి రావడానికి 13:0:45–10గ్రాంబోరాన్–1గ్రాంక్లోరో పైరిఫాస్ 50 శాతం ఇసి–2 మి.లీ.ంకాపర్ అక్సీ క్లోరైడ్–3గ్రాంబంక లేదా జిగురు 0.5 మి.లీ.ఒక లీటరు నీటికి కలిపి చెట్టు కాండం,కొమ్మలు అంతా బాగా తడిచేలాగ పిచికారి చేయాలి.పది రోజుల తరువాత కూడా పూత రావడం ఆలస్యం అయితే 13:0:45–10 గ్రాంఫార్ములా4–2గ్రా.ఒక లీటరు నీటికి కలిపి మరొక సారి పిచికారి చేసుకోవడం వలన సరైన సమయానికి పూత ఒకేసారిగా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

రైతన్నలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ధర్మపురి, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. రైతన్నల భూములను లాక్కొని ఆదానికి,తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మేడారం సింగల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి,సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పుస్కూరి జితేందర్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిట్ట తిరుపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, మాజీ మండల కో ఆప్షన్ ఎండి రఫీ,రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ పాకాల రాజన్న,జిల్లా సభ్యులు ఎగేల స్వామి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్ అనుబంధ శాఖ అధ్యక్షులు దేవి నలినికాంత్, దేవి వంశీకృష్ణ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు అంజయ్య, దాడి సదయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త మోహన్, నాడెం శ్రీనివాస్, ఎండి అజం బాబా, నారా ప్రేమ్ సాగర్, సురకంటి సతీష్ రెడ్డి, గంధం తిరుపతి, దేవి రాజారాం, పుట్ట తిరుపతి, బాణాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

మైలవరం కెనాల్ నీటి పారుదల డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు వెంకట జయరామిరెడ్డి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): రైతులకు నిరంతరం అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మైలవరం కెనాల్ నీటి పారుదల డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బూతురు వెంకట జయరామిరెడ్డి తెలిపారు. ఇటీవల సాగునీటి పారుదల శాఖకు జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా గెలుపొందిన వారి నుండి మంగళవారం మైలవరం కెనాల్ నీటి పారుదల డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షుడిగా బూతురు వెంకట జయరామిరెడ్డిని, ఉపాధ్యక్షుడిగా ఎద్దుల ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గా ఎన్నికైన బూతురు వెంకట జయరామిరెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన డైరెక్టర్లకు, తోటి అధ్యక్షులకు, సర్పంచ్ లకు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి, మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వరరెడ్డికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని వివరించారు. ప్రతి ఆయకట్టుకు నీరందేలా కృషి చేస్తామని తెలిపారు. రైతులు సలహాలు ఇవ్వవచ్చని, లేదా వారి సమస్యలు తెలిపితే అధికారులు, ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించడానికి కృషి చేస్తానని వివరించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులు క్రమబద్ధీకరణకు అర్హులు

జగిత్యాల, డిసెంబరు 17 (నిఘా న్యూస్): రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఆర్డర్ ఆఫ్ మెరిట్, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికైన సమగ్ర శిక్ష ఉద్యోగులు నూటికి నూరు శాతం క్రమబద్ధీకరణకు అర్హులేనని పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఎనిమిదవ రోజు మంగళవారం పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరుతున్నవి గొంతెమ్మ కోరికలు కావని అన్నారు. వీరిని క్రమబద్ధీకరించడం వలన ప్రభుత్వానికి వచ్చిన నష్టం లేదన్నారు.అందుకే అన్ని ఉపాధ్యాయ సంఘాలు వీరి సమ్మెకు మద్దతు పలుకుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే తాను ముగ్గురు మంత్రులు ఇద్దరు ఎమ్మెల్యేలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కరించేలా కృషి చేయాలని మాట్లాడినట్టు తెలిపారు. వీరి డిమాండ్లలో న్యాయం ఉంది కాబట్టే చట్ట సభల్లో చర్చకు వస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండ బేరి నరేష్, మసిపట్ల రాజేందర్, రిటైర్డ్ హెచ్ఎంలు ప్రభాకర్ రావు, వెంకటరమణ, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరింది. రోజుకో రీతిలో నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు మంగళవారం బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే తమను రెగ్యులరైజ్ చేయాలని అంతవరకు బేసిక్ పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

లగచర్ల రైతులపై కేసులను ఎత్తి వేయాలి

డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

మేడిపల్లి, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం పీర్జాదిగూడ బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అందజేశారు. అరాచక, దుర్మార్గ, ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నలుపు రంగు కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెయ్యని తప్పునకు, కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజక వర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో పెట్టిందని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళాఅధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభుత్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, పింగళి జోగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, బత్తుల కిరణ్, శ్రీరాములు, సరస్వతి, పల్లవి, ఇందిరా, లావణ్య, కళ్యాణి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు దితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అభియాన్ పై సమీక్షించిన కలెక్టర్

నారాయణపేట, డిసెంబర్ 18 (నిఘా న్యూస్): సంపూర్ణ అభియాన్ పై సమీక్షించిన కలెక్టర్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఈ నెల 26 న నారాయణపేట జిల్లాలోని నర్వ మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ, భూగర్భ జల శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ నీతి అయోగ్ సూచించిన రంగాలలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగా అన్ని నివేదికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమాల అమలు తీరు పై కేంద్ర సహాయ మంత్రి సమీక్షిస్తారని, అధికారులు ప్రగతి నివేదికలను తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. విద్య, వైద్య, సంక్షేమ శాఖల పనితీరు సంతృప్తి పరంగా ఉన్నా, వ్యవసాయ శాఖ చేపట్టాల్సిన మట్టి నమూనాల సేకరణ ఎందుకు జరగలేదని కలెక్టర్ డి ఏ ఓ జాన్ సుధాకర్ ను ప్రశ్నించారు.

రైతుల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

బాలాపూర్, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లెలగూడ అంబేద్కర్ చౌరస్తాలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, సిద్ధాల పద్మ అంజయ్య, సిద్ధాల లావణ్య బీరప్ప, కో–ఆప్షన్ సభ్యులు రజాక్, పార్టీ నాయకులు దీప్ లాల్ చౌహాన్, గోపి యాదవ్, జంగయ్య, గొట్టే శేఖర్ రెడ్డి, జమాల్పూర్ బాల్ రాజ్, బలరాం, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మీర్ పేట్ లో అనుమతులు లేని నిర్మాణాల కూల్చివేత

బాలాపూర్, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్లగూడ 20వ డివిజన్ గాయత్రి నగర్ ఫేస్ వన్ సర్వే నెంబరు 31, 32 లోని 267 గజాల స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణ పనులపై ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్, సబ్ రిజిస్ట్రార్లకు కంప్లైంట్ ఇవ్వడం జరగడంతో మీర్పేట్ కార్పొరేషన్ టిపిఓ తన సిబ్బందితో అక్రమ నిర్మాణాన్ని జెసిబితో కూల్చివేస్తుండగా స్థానిక కార్పొరేటర్ భర్త అడ్డుకోవడం జరిగిందని కబ్జాదారులపై చట్టపరమైన చర్యలతో పాటు అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి, సభ్యులు మల్లారెడ్డి, ఆంజనేయులు, శ్రావణ్ డిమాండ్ చేశారు.

క్రీడలు నైతిక విలువలు పెంచే సాధనాలు

ఒడి ఎఫ్ చీఫ్ జనరల్ ఐ ఒ ఎల్ ఎం కే రాజీవ్ మతూర్

సంగారెడ్డి, డిసెంబర్ 17 (నిఘా న్యూస్): ఓ డి ఎఫ్ ఎ వి యన్ ఎల్ స్పోర్ట్ మీట్ క్రీడాకారుల ప్రతిభ కు నిదర్శనంగా నిలుస్తాయి ,క్రికెట్ వాలీబాల్ ఆటలు క్రీడాకారుల స్ఫూర్తికి నిదర్శనం కావాలని ఒడి ఎఫ్ ఏ ఏ వి ఎన్ ఎల్ స్పోర్ట్స్ మీట్ ముఖ్య అతిథి టోర్నమెంట్ చీఫ్ ఐ ఒ ఎల్ ఎం కే రాజీవ్ మాతూర్ అన్నారు.మంగళ వారం ఒడి ఫ్ లో స్పోర్ట్స్ మిట్ క్రికేట్ టోర్నమెంట్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులతో ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. క్రీడాకారుల ప్రేరణకు, క్రమశిక్షణకు, క్రీడా స్ఫూర్తికి ఈ ఆటలు నిదర్శనమని పేర్కొన్నారు. మంచి క్రీడాకారులను వెలుగు లోకి తేవడానికి ఈ క్రీడ పోటీలు దోహద పడుతయన్నారు.ఆటగాళ్లకు పలు కీలక సందేశాలు చేశారు.ప్రతి ఆటలో క్రీడా స్ఫూర్తి ఉండాలని పేర్కొన్నారు.క్రీడలు విజయానికి మాత్రమే కాదు, జీవిత%శీ%లో నైతిక విలువలకు పాఠాలు నేర్పే సాధనాలన్నారు.